## ఐదవ పాఠం

## الدرس الخامس

### బహిరంగ ప్రచారం

### الدعوة الجهرية

ప్రవక్త (ﷺ) వ్యక్తిగత, రహస్య ప్రచారంలో మూడు సంవత్సరాలు గడిపాక, ఒక రోజు అల్లాహ్ ఈ వహీ యె పంపాడు: **నీకు ఆజ్ఞాపించబడుతూ ఉండిన విషయాన్ని బహిరంగంగా ఎలుగెత్తి చాటు .షిర్క్ చేసేవారిని ఏ మాత్రం లెక్క చేయకు.** (హిజ్ర్94 :15 ).

ఈ ఆదేశానుసారం ఒక రోజు ప్రవక్త (ﷺ) సఫా కొండపై ఎక్కి మక్కా వాసులను పిలిచారు. చాలా మంది పోగయ్యారు. వారి లో ఆయన పినతండ్రి అబూ లహబ్ కూడా ఉన్నాడు. అల్లాహ్, ఆయన ప్రవక్తకు అందరికన్నా ఎక్కువ కఠిన శత్రువుడు ఇతడే. ప్రజలందరు పోగైన తర్వాత "కొండ ఆవల మీ శత్రువులు, మీపై దండెత్తడానికి సిద్ధంగా ఉన్నారని నేనంటే మీరు నమ్ముతారా?". అని ప్రవక్త అడిగారు. వారందరు "మేము మిమ్మల్ని సత్యసంధులుగా, విశ్వసనీయులుగానే చూశాము కనుక మీరు చెప్పేది ఖచ్చితంగా నమ్ముతాం" అని ఏకంగా అన్నారు. అప్పుడు ప్రవక్త "నేను మిమ్మల్ని మీ ముందు రానున్న భయకరమైన శిక్షల నుండి హెచ్చరిస్తున్నాను" అని చెబుతూ అల్లాహ్ అద్వితీయుని ఆరాధన వైపుకు పిలుస్తూ, విగ్రహారాధనను వదులుకోవాలని బోధించారు. ప్రజల మధ్య నుండి అబూ లహబ్ ఆగ్రహంతో ముందుకు వచ్చి "నీ చేతులు విరుగుగాకా, ఇందుకేనా మమ్మల్ని రప్పించింది అని దూషించ సాగాడు. అటు అల్లాహ్ ఈ సూరా అవతరింపజేశాడు: **అబూ లహబ్ చేతులు విరిగి పోయాయి !అతడు సర్వ నాశనం అయి పోయాడు .అతడి ఆస్తిపాస్తులు ,అతడి సంపాదన అంతా అతనికి పనికి రాకుండా పోయింది .చివరికి అతడు తప్పకుండా భగభగమండే అగ్నిలో పడవేయ -బడతాడు .అంతే కాదు )అతడితో పాటు (అతడి భార్య కూడా అందులో పడవేయబడుతుంది .ఆమె చాడీలు చెబుతూ కలహాలు రేపే స్త్రీ .ఆమె మెడలో బాగా పేనిన ఒక త్రాడు ఉంటుంది) .లహబ్ (5-1 :111 )**

ప్రవక్త (ﷺ) ధర్మప్రచారం కొనసాగిస్తునే ఉన్నారు. అయితే ఇప్పుడు వారి సమావేశాల్లో నిలబడి బహిరంగంగా వారిని ఇస్లాం వైపుకు పిలవడం, కాబా వద్ద నమాజు చేయడం ఆరంభించారు. ప్రజలు కలుసుకునే ప్రాంతాల్లో, బాజారుల్లోకి వచ్చి ఇస్లాం గురించి బోధించే వారు. అందువల్ల ఆయన ఎన్నో సార్లు నా నా రకాల బాధలకు గురయ్యారు. ఆయన్ని విశ్వసించినవారు కూడా అవిశ్వాసుల యాతనలకు బలిఅయ్యే వారు. వారిలో యాసిర్, సుమయ్యా మరియు వారిద్దరి కొడుకు అమ్మార్ (రజియల్లాహు అన్హుమ్)లు ప్రసిద్ధి చెందారు. చివరికి అమ్మార్ తల్లిదండ్రులు ఆ యాతనలను భరించలేక షహీద్ (అమరగతి) అయ్యారు. సుమయ్యా ఇస్లాంలో తొలి షహీద్ గా పేరునొందారు. అలాగే బిలాల్ బిన్ అబీ రిబాహ్ హబషీ రజియల్లాహు అన్హు కూడా ఉమయ్య బిన్ ఖలఫ్ మరియు అబూ జహల్ చేత ఘోరంగా శిక్షించబడ్డారు. వాస్తవానికి బిలాల్, అబూ బక్ర్ పిలుపు ,ప్రోత్సహంతో ఇస్లాం స్వీకరించారు .ఈ విషయం బిలాల్ యజమాని ఉమయ్యా బిన్ ఖలఫ్ కు తెలిసింది . అతడు ఆయనపై ఘోరమైన హింసా దౌర్జన్యాలు చేశాడు .ఇవన్నీ ఆయన ఇస్లాం వదలుకోవాలని .కాని ఆయన అతని మాటను ధిక్కరించి ,ఇస్లాం ధర్మంపై స్థిరంగా ఉండిపోయారు .ఉమయ్యా బిలాల్ ను సంకెళ్ళలో బంధించి ,మండే ఎడారి ఇసుకపై పడవేసి ,బరువైన బండ ఆయన ఎదపై పెట్టేవాడు) .అయినప్పటికీ బిలాల్ నిరాకరించేవారు (అందుకు ఆయన మెడలో తాడు కట్టి అగ్ని కుర్పిస్తున్న ఎండలో ,మాడు ఇసుకలో ఆయన్ని లాగేవాడు) .ఆ దౌర్జన్యుడు ఇంతటితో తృప్తి పడక (తన మిత్రులతో కలసి ఒకరెనుకొకరు అలసిపోయే వరకు బిలాల్ పై కొరడా దెబ్బల వర్షం కురిపించేవారు .అంతులేని బాధలకు గురయినప్పటికీ నోటితో మాత్రం" అహద్ ,అహద్) "అల్లాహ్ ఒక్కడే ,అల్లాహ్ ఒక్కడే (అనే పదాలే వినవచ్చేవి .ఒకసారి అబూ బక్ర్ తన దారిన వెళుతూ బిలాల్ అనుభవిస్తున్న బాధను చూశారు .అప్పుడే ఉమయ్యాతో సంప్రదించి అతన్ని ఖరీదు చేసి అల్లాహ్ కొరకు బానిసత్వం నుండి విముక్తి కలిగించారు .

ఈ దౌర్జన్యఖాండలు హెచ్చు పెరుగుతన్నందు వల్ల ,వారు ఇప్పుడే తమ ఇస్లాంను మరియు వారు రహస్యంగా ఒక చోట కలిసి శిక్షణ పొందుతున్న విషయాల్ని బహిర్గతం చేయవద్దని ప్రవక్త (ﷺ) ముస్లింలకు ఆదేశించారు. ఇది ఎంతో గొప్ప వివేకం. ఎందుకంటే ఇప్పుడే వారు తమ ఇస్లాంను బహిర్గతం చేశారంటే ప్రవక్త వారికి ఇచ్చే శిక్షణ మరియు విద్యకు అవిశ్వాసులు అడ్డు పడుట నిస్సందేహం. అందు వల్ల రెండు వర్గాల మధ్య ఒక పెద్ద ఘర్షణ సంభవించవచ్చు. ముస్లింలు ఇంకా అతి తక్కువ సంఖ్యలో ఉన్నారు గనక ఎక్కువ నష్టం వారికే వాటిల్లవచ్చు. అంతేమిటి బొత్తిగే అంతం కావచ్చు. అందుకే ముస్లిములు తమ ఇస్లాం బహిర్గతం చేయవద్దని ఆదేశించి ప్రవక్త (ﷺ) మంచి ఉపాయం చేశారు. కాని ప్రవక్త (ﷺ) మాత్రం ధర్మ ప్రచారం, అల్లాహ్ ఆరాధన విరోధుల సమక్షంలో బహిరంగంగా చేసేవారు. వారు ఎన్ని విధాలుగా బాధించినా సహించేవారు.